

# మనం

తూర్పు పశ్చిమ, జిల్లాలు


ఆదివారం 20-07- 2025

4 పేజీలు




# వాడపల్లి వెంకటేశ్వర స్వామి దర్శించుకున్న ఎమ్మెల్సీ సోము వీర్రాజు







**ఆత్రేయపురం జూలై 19 మనం న్యూస్.** ఆత్రేయపురం మండలంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని శనివారం బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు దంపతులు, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి దంపతులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఈవో, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు ఘన స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం అందించి స్వామి వారి తీర్థప్రసాదాలను, జ్ఞాపికగా ఫోటోను బహుకరించారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కోనసీమ తిరుమల, ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తెలుగు ప్రజలంతా ఏడువారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అంటూ సుమారు లక్ష మంది భక్తులు బారులు తీరి స్వామివారి దర్శనం చేసుకోవడం చాలా అద్భుతమని, కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా స్వామివారు ప్రసిద్ధిగాంచారని ఈరోజు స్వామివారిని దర్శించుకోవడం చాలా ఆనందదాయకమని, అదృష్టంగా భావిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యనందం, తమలంపూడి రామకృష్ణ రెడ్డి, ఆత్రేయపురం మండల అధ్యక్షుడు యు. వెంకటేశ్వరరావు, రాష్ట్ర యువమోర్చ కార్యదర్శి కాలాబత్తుల చిన్నారి, రాష్ట్ర యువమోర్చ అధికార ప్రతినిధి పాలూరి జయప్రకాశ్ నారాయణ, నియోజకవర్గ కన్వీనర్ అయనవిల్లి సత్తిబాబు, స్టేట్ కౌన్సిల్ నెంబర్ శిష్ట కుటుంబ రావు, మాజీ అధ్యక్షులు నడింపల్లి సుబ్బరాజు, సంపతీ కనకేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దం శెట్టి శ్రీనివాస్, పెన్నాడా చిన్నా, బొర్రా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# కైకలూరు లో ఏసీబీ అధికారులుకు పట్టుబడ్డ అవినీతి తిమింగలం

## 20 వేలు లంచం తీసుకుంటూ పట్టుపడ్డ సీనియర్ అకౌంటెంట్





**కైకలూరు, జులై 19,మనం బ్యూరో** :కైకలూరు సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఆకస్మికంగా ఏసీబీ దాడులు జరిగాయి. ఎసిబి అధికారులు వివరాలు మేరకు కైకలూరు పట్టణానికి చెందిన షేక్ అబ్దుల్ సుభాని (69) రెవిన్యూ శాఖలో అటెండర్ గా విధులు నిర్వహించేవారు. 2016లో రిటైర్డ్ అయ్యారు. వివిధ కారణాల వలన పెంక్షన్ ఖరారు కాకపోవడంతో 9 సంవత్సరాలుగా పెంక్షన్ ప్రాసెస్ జరుగుతూ మూడు నెలల క్రితం ఏలూరు ట్రెజరీ కార్యాలయం నుండి కైకలూరు సబ్ ట్రెజరీ ఆఫీస్ కు పెంక్షన్,గ్రాట్యూటీ అనే రెండు బిల్లులను ప్రాసెస్ చేయాలని రావడం జరిగింది. దీంతో ఫిర్యాదు షేక్ సుభాని కైకలూరు సబ్ ట్రెజరీ సీనియర్ అకౌంటెంట్ గా పనిచేస్తున్న కె హనుమంతరావును కలవగా ఫైల్ చెక్ చేసి రూ 33 లక్షలకు గాను సుమారు 2 పర్సంటేజ్ అనగా రూ 66 వేలు ఇస్తే బిల్లు చేస్తామని డిమాండ్ చేయడంతో ఫిర్యాదు చివరికి రూ 55 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. మొదట విడతగా జూన్ 27వ తేదీన రూ 10 వేలు అందజేయడంతో ఈనెల రెండవ తేదీ అనగా రూ 26 లక్షలు బిల్ మంజూరు చేసి సుభాని ఖాతాలో ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది. ఫిర్యాదు సుభాని ఇదేంటి ఇంకా రూ 6 లక్షలు పెండింగ్ ఉంచారని హనుమంతరావును అడుగగా మిగిలిన రూ 45 వేల్లో ఇంకో రూ 20 వేలు ముందుగా ఇస్తే బిల్లు చేస్తామని డిమాండ్ చేయడంతో చేసేదేమీ లేక రూ 20 వేలు ఇస్తానని మిగిలినవి పని పూర్తయ్యాక ఇవ్వమనడంతో ఒప్పందం కుదుర్చుకుని ఫిర్యాదు సుభాని ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో ఏసీబీ అధికారులు పథకం ప్రకారం శనివారం దాడి చేయగా ట్రెజరీ సీనియర్ అకౌంటెంట్ రూ 20 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డారు. ఈ సందర్భంగా ఏసీబీ ఏలూరు డి.ఎస్.పి వి సుబ్బరాజు మాట్లాడుతూ కైకలూరు పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించాలని కోరారు.

# అన్నదానాలకు ఇకపై వార్డు సచివాలయంలో నమోదు తప్పనిసరి

- స్వచ్ఛ రాజమహేంద్రవరం నిర్మాణంలో భాగంగా నిర్ణయం

- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, జూలై 19, మనం న్యూస్** : నగరంలో ఎవరైనా దాతలు, ఎన్జీవో, స్వచ్ఛంద సేవా సంస్థలు అన్నదానాలు నిర్వహించాలంటే ఇకపై నగరపాలక సంస్థ అనుమతులు తప్పనిసరి అని జిల్లా కలెక్టర్, కమిషనర్ పి.ప్రశాంతి ఓ ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛ రాజమహేంద్రవరం నిర్మాణంలో భాగంగా ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు వెల్లడించారు. పేదలు, అభాగ్యులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో పుణ్యకార్యమని.. కానీ ముందస్తుగా 48 గంటల ముందు తమ తమ వార్డు సచివాలయాల పరిధిలో పర్మిషన్ తీసుకోవడం ద్వారా ప్లాస్టిక్ ప్లేట్లు(సింగిల్ యూస్డ్ ప్లాస్టిక్) నిషేధంతో పాటు ఆయా ప్రాంతాలలో ముందుగానే డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. తద్వారా తిన్న ప్లేట్లు రోడ్ల ప్రక్కన, సైడ్ కాల్వలలో పడవేయకుండా.. డస్ట్ బిన్ లలో పడవేయడం ద్వారా ఆ ప్రాంతంలో పారిశుద్ధ్యాన్ని కాపాడిన వారవుతామని చెప్పారు. ముఖ్యంగా పండుగల వేళ ఇతర ముఖ్య సాంప్రదాయక రోజులలో రోడ్ల మీద అన్నదానాలు, ప్రసాదాలు, మజ్జిగ, మంచినీరు వంటివి ప్లాస్టిక్ గ్లాసుల ద్వారా పంచడం తర్వాత ప్రజలు వాటిని రోడ్ల మీద పారవేయడం జరుగుతోందన్నారు. అలాగే గోదావరి గట్టు వెంబడి ప్లాట్ ఫారంపై నివసిస్తున్న అనాథలు, అభాగ్యులుకు కొందరు దాతలు ప్రతిరోజు టిఫిన్లు, భోజనం సరఫరా చేస్తుంటారని.. కానీ వ్యర్థాలను అక్కడే పారవేయడంతో ఆ ప్రాంతం అపరిశుభ్రంగా మారుతోందన్నారు. కనుక దాతలు, స్వచ్ఛంద సంస్థలు ఎవరైనా వితరణ చేయు ముందు తమ వార్డు సచివాలయంలో పేరు, సంస్థ వివరాలు కచ్చితంగా నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. కార్పొరేషన్ ఆరోగ్యశాఖాధికారి పర్మిషన్ ఇచ్చిన అనంతరం సచివాలయ ప్లానింగ్ సెక్రటరీ సాయంతో ట్రాఫిక్ కు అంతరాయం లేని ప్రదేశంలో అన్న వితరణ నిర్వహించుకోవాల్సి ఉంటుందన్నారు. అలాగే అన్నదాన అనంతరం శానిటేషన్ సెక్రటరీకి సమాచారం అందించిన యెడల వ్యర్థాలను వాహనం ద్వారా సేకరించడం జరుగుతుందన్నారు. కనుక స్వచ్ఛంద సంస్థలు నగరపాలక సంస్థతో సహకరించి.. క్లీన్ రాజమహేంద్రవరంలో భాగస్వాములు కావాలని కోరారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# పాత్రికేయుల పిల్లల్లో విద్యా ప్రతిభకు...సహకారం అవసరం

## జర్నలిస్టుల సంక్షేమ సంఘంలిఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనసతీష్

గొల్లప్రోలు, జూలై 19, మనం న్యూస్ : నూజివీడు ఐఐటీలో సీటు సాధించిన వినీల్ తో కేక్ కట్ చేయించి, సాలువా కప్పి అభినందించిన సీనియర్ జర్నలిస్ట్ కొమ్మన సతీష్. వినీల్ ఉన్నత చదువుల కోసం రూ 6000 సహాయం అందించిన సీనియర్ పాత్రికేయుడు కొమ్మన సతీష్. సాక్షి టీవీ వీడియో జర్నలిస్ట్ రమణ కుమారుడు వినీల్ నూజివీడు ఐఐటీలో సీటు సాధించడం గొప్ప విజయం. ఈ విజయం ఎంతో ఆనందం.. స్ఫూర్తిదాయకం.. పాత్రికేయుల పిల్లలు విద్యలో నైపుణ్యంవంతమైన ప్రతిభ చూపిస్తున్నారని.... ఎందులోనూ వారు తీసుపోరని అయితే ఆర్థికంగా వెనుకబడిన పాత్రికేయుడు వారి పిల్లల ప్రతిభకు తగ్గా ఉన్నత చదువులు అందించలేక మనోవేదన పడుతున్నాడని... అటువంటి విద్య ప్రతిభ గల పాత్రికేయుల పిల్లలకు ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాల సహకారం అవసరమని.. ప్రజా ప్రతినిధులు పెద్ద మనసుతో పాత్రికేయుల పిల్లలు విద్యా లో నైపుణ్యవంతమైన ప్రతిభ ఉన్నవారికి... ఇతర ప్రాంతాల్లో ఉన్నత చదువుల్లో ఎదుగుదలకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులు, సూర్య పేపర్ బ్యూరో కొమ్మన సతీష్ విజ్ఞప్తి చేశారు. సీనియర్ సాక్షి టీవీ సీనియర్ కెమెరా జర్నలిస్ట్ రమణ కుమారుడు వినీల్ 2025 సంవత్సర పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం అనగా 600 మార్కులకు 501 మార్కుల సొంతం చేసుకుని.. అంతటితో ఆగక ప్రతిష్టాత్మకమైన నూజివీడు ఐఐటీ సీటును సాధించుకొన్న వినిల్ మరింత ప్రతిభతో ముందుకు సాగాలని భవిష్యత్తులో రాష్ట్రం గర్వించదగ్గ గొప్ప ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ... ఈ ఉన్నత చదువుల్లో అతని కావలసిన సహకారం అందించడానికి జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఎప్పుడు ముందుంటుందని కొమ్మన సతీష్ తెలియజేశారు. జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారానికి జె ఎస్ ఎస్ కొన్ని ఏళ్ల నుంచి ఆర్థిక సహకారం, జర్నలిస్టుల తరపున పోరాటం ఎప్పుడు చేస్తుంనేవుందని... ఇకపై కూడా అదే సహకారం అందిస్తూ ఉంటుందని జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఏపీ అధ్యక్షులు కొమ్మన సతీష్ స్పష్టం చేశారు. నూజివీడు ఐఐటీలో సీటు సాధించి ఉన్నత చదువులు చదవడానికి నూజివీడు వెళుతున్న వినీల్ కి అతని తండ్రి పడుతున్న కష్టం గురించి వివరించి గొప్ప చదువుతో రాష్ట్రానికి, అతని తండ్రికి గొప్ప పేరు ప్రఖ్యాతులు తెచ్చే విధంగా ఎదగాల్సిన అవసరం ఉందని సతీష్ తెలియజేశారు. వినీల్ ఉన్నత చదువుల కోసం రూ 6000 ఆర్థిక సహకారం కొమ్మన సతీష్ అందించారు. వినీల్ మాటలు అతని ప్రతిభ అందర్నీ ఆకట్టుకుంటున్నాయి. సరస్వతీపుత్రుడు వినీల్...





# ప్లాస్టిక్ నిర్మూలనలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

## "ప్లాస్టిక్ వద్దు కాటన్ ముద్దు"

## జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

**రాజమహేంద్రవరం, జూలై 19, మనం న్యూస్ :** ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి పిలుపునిచ్చారు. శనివారం ఉదయం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర (ఎస్ఏఎస్ఏ) కార్యక్రమంలో భాగంగా శనివారం రాజమహేంద్రవరం లోని వై జంక్షన్ నుంచి సుబ్రహ్మణ్యం మైదానం వరకు జరిగిన "ప్లాస్టిక్ వాడకాన్ని ఆపేద్దాం" ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ ప్రతినెల ఒక్కో థీమ్ తో కార్యక్రమం ఎస్.ఎ.ఎస్.ఎ కార్యక్రమాన్ని చేపడు తున్నామన్నారు. జూలై నెలలో "ప్లాస్టిక్ వాడకాన్ని ఆపేద్దాం" (%జుఅఎ బంవ శీట జూశ్రీఖర్‌అఎ%) అనే ఇతివృత్తంతో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. పర్యావరణానికి సంబంధించి జరిగే అనర్థాలు పై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టినా, ప్లాస్టిక్ వినియోగాన్ని ఆశించిన మేర తగ్గించలేక పోతున్నామన్నారు. ఇకనైనా ఈ అంశంపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఇటువంటి కార్యక్రమాలు విజయ వంతమవుతుంద న్నారు చెప్పారు. బయటికి వెళ్ళేటప్పుడు ప్లాస్టిక్ కవర్లు కాక జ్యూట్ బ్యాగులను, కాటన్ బ్యాగు లను వెంట తీసుకువెళ్లాలని ప్రజలకు సూచించారు. ప్లాస్టిక్ ను వినియోగిస్తున్న వారిపై రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ తనిఖీలు నిర్వహించి, జరిమానాలు విధిస్తోందని చెప్పారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా రూపొందించిన వస్తువులను మెప్మా ద్వారా అందుబాటు లో ఉంచినట్లు చెప్పారు. ఇటీవల రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు స్వచ్ఛ సర్వేక్షణ అవార్డు లభించిందని, ఈ అవార్డు మనకి రావడంతో మన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. స్వచ్ఛత విషయంలో ప్రమాణాలు మరింతగా పెరిగేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మన ఇంటిని శుభ్రంగా ఉంచుకున్నట్లుగానే నగరాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్.వి. రామలింగేశ్వర్ మాట్లాడుతూ... ప్రజలు ప్లాస్టిక్ కవర్లు వినియోగించ కుండా వెనక్కి తిరిగి ఇచ్చేస్తే వారికి నగరపాలక సంస్థ ప్రోత్సాహక బహుమతిని అందజేస్తుందని చెప్పారు. దీనికోసం జాంపేట జంక్షన్, వి ఎల్ పురం, దానవాయి పేటలో ప్రత్యేక ఔట్లెట్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ శాఖల సిబ్బంది "ప్లాస్టిక్ వద్దు కాటనే ముద్దు", "ప్లాస్టిక్ భూతం, పర్యావరణ హాని" అనే నినాదాలతో రూపొందించిన ప్లకార్డులను చేబూని ర్యాలీలో పాల్గొన్నారు. ఈకార్యాక్రమంలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ ఆర్.వి. రామలింగేశ్వర్, ఆర్ ఎం సి ఆరోగ్యాధికారిణి డా వి. వినూత్న, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# మా సమస్యలు తీర్చండి అంటున్న ఆ గ్రామ వాసులు

## చల్లవారిగూడెం పంచాయతీ పరిధిలో ఉన్న ఆర్ అండ్ ఆర్ కాలనీలో అన్ని సమస్యలే

జంగారెడ్డిగూడెం రూరల్, జులై 19 మనం న్యూస్ : జంగారెడ్డిగూడెం మండలం చల్లవారిగూడెం పంచాయతీ పరిధిలో ఉన్న ఆర్ అండ్ ఆర్ కాలనీకి ఒక వారం రోజుల క్రితం వేలేరుపాడు మండలం రాపాక గమ్ము నుంచి 80 కుటుంబాలను ఇక్కడికి తరలించడం జరిగింది కానీ ఇక్కడ కనీస సదుపాయాలు లేక ఇక్కడ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్కడున్న సమస్యలు ఇక్కడ తరలివచ్చిన తర్వాత కనీసం రెండు నియోజకవర్గ ఎమ్మెల్యేలు కూడా ఎవరూ పట్టించుకోని పరిస్థితి ప్రభుత్వం నుంచి ఏ ఒక్క సహాయం కూడా మాకు అందలేదని ఆవేదన ఉపాధి లేదు తినడానికి తిండి కూడా లేదని అక్కడ ప్రజలు గగ్గోలు పెడుతున్నారు కనీసం వాటర్ సదుపాయం కూడా అంతంత మాత్రం గానే ఉందని వారు వాపోతున్నారు. కాలకృత్యాలు తీర్చుకోవడానికి కనీసం బాత్రూం కలెక్షన్లు కూడా లేని దుస్థితి ఇక్కడ కట్టిన ఇల్లులు కూడా వర్షం వస్తే తడిసిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఫ్యాన్లు బిగించుకోవడానికి స్లాబ్ కి ఫ్యాన్ రింగులు కూడ లేని దుస్థితి దోమల తో పోరాటం చేస్తున్నారని వారి ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మాకు దోమతెరలు కూడా లేవు మాకు అవి అందజేయాలని ప్రభుత్వాన్ని వారు వేడుకుంటున్నారు. అధికారులు ఆర్డీవో మరియు ఎమ్మార్వో వారు మమ్మల్ని ఇక్కడికి తరలించడం జరిగింది తీసుకొచ్చిన తర్వాత మా పరిస్థితులు ఇక్కడ ఏమీ బాగోలేదు మాకు ఉపాధి లేదు ఇక్కడ మాకు ఉపాధి కల్పించాలని అని కోరుతున్నారు మాకు తినడానికి తిండి కూడా లేదని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరెంటు సదుపాయం కూడా అంతంత మాత్రమే ఉందని చెప్తున్నారు ఇక్కడి నుంచి మాకు ఏదైనా ప్రమాదం జరిగితే కనీసం వెళ్లడానికి ఆటో మార్గం కూడా సరిగా లేదని ఆటోలు కూడా తిరిగే పరిస్థితి ఈ మార్గం గుండా లేదని చెపుతున్నారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఉపాధి లేకుండా బ్రతకడం చాలా కష్టమని వాళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో ఎన్నో భవనాలు పూర్తి కాక శిథిల వ్యవస్థకు చేరుకుంటున్నాయి. ముప్పు ప్రాంత ప్రజల్ని మమ్మల్ని అక్కడ నుండి తీసుకొచ్చి కనీసం ప్రభుత్వం నుంచి మాకు నిత్యవసర సరుకులు కూడా అందజేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పేద ప్రజలు అంటే మరి అంత లోకువ అని ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. మా పిల్లల్ని ప్రభుత్వ స్కూల్లో చదివించడానికి కూడా కనీసం ఇక్కడ స్కూలు లేదని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేము కష్టపడి కూలి పని చేసుకునే వాళ్ళం మమ్మల్ని ఇలా ఏడిపించడం మీకు న్యాయమేనా అని అధికారులను వేడుకుంటున్నారు. మేము ప్రశ్నిస్తే మమ్మల్ని అధికారులు వచ్చి మాపై దురుసుగా మాట్లాడుతున్నారు అని అక్కడ ప్రజలు వాపోతున్నారు. ఏదేమైనా ఆర్ అండ్ ఆర్ కాలనీ ఒక పెద్ద సమస్యల గుట్టలా కనిపిస్తుందని ఇక్కడ ప్రజలు చెబుతున్నారు. దయచేసి అధికారులు పట్టించుకోని మాకు తగిన సౌకర్యాలు కల్పించి మా సమస్యలు తీర్చాలని ప్రభుత్వాన్ని అధికారులను ప్రజాప్రతినిధుల్ని వేడుకుంటున్నామని చెబుతున్నారు.





# రుద్రంకోట గ్రామంలో స్వర్ణ ఆంధ్రబిస్వచ్ఛఆంధ్ర






**వేలేరుపాడు , జులై: 19 మనం న్యూస్ :** వేలేరుపాడు మండలం రుద్రంకోట గ్రామ పంచాయతీ పరిధిలో రుద్రం కోట గ్రామం లో శనివారం స్వర్ణ ఆంధ్రా, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతీ మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రా, పరిసరాల పరి శుభ్రత కార్యక్రమం ఉంటుంది అని రుద్రం కోట గ్రామ పంచాయతీ సెక్రటరీ కె. వెంకటేశ్వ రావు తెలియ జేశారు. ప్లాస్టిక్ కాలుష్యం మనకు అంతంఅని, ప్లాస్టిక్ సంచులు వద్దు గుడ్డల సంచులు ముద్దు, ప్లాస్టిక్‌ని బహిష్కరించండి కాలుష్యన్ని నివారించండి అనే నినాదాలతో సచివాలయం సిబ్బంది అలాగే గ్రామ ప్రజలు సచివాలయం నుండి స్కూల్ వరకూ ర్యాలీ నిర్వహించి మహాలక్ష్మి గుడి వద్ద ఉన్న రచ్చబండ వద్ద మానవ హారం నిర్వహించారు. అదేవిదంగా ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు బీజేపీ పార్టీ మండల ప్రధాన కార్య దర్శి సారె. బాబ్జి మాట్లాడుతూ ఇంటి ఆవరణలో పరిశుభ్రంగా ఉంచాలని,నీటి గుంతలు లేకుండా చూడాలని అన్నారు.దోమలు లేకుండా చేసి ఆరోగ్యంగా ఉండాలని అప్పుడే స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా సార్థక మౌతుంది అని తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు, సచివాలయం సిబ్బంది ఉపాధి సిబ్బంది నుండి తుంగా. శ్రీను తెలుగుదేశం పార్టీ గ్రామ జనరల్ సెక్రటరీ కొవ్వాల. రామకృష్ణ పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ని నిషేదించండి- భవిష్యత్ తరాలను కాపాడండి






**తాళ్లపూడి, 19 జూలై (మనం న్యూస్ ) :** తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామ పంచాయతీ అద్వర్యం లో స్వర్ణా ంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర ( సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం ) కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి డీ.ఎస్సీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపీడీవో ఎస్. వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, డ్వాక్రా సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది తో ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ ని నిషేదించండి- భవిష్యత్ తరాలను కాపాడండి, భూమిని రక్షించండి. ప్లాస్టిక్ వాడకం మానండి-భవిష్యత్ తరాలను కాపాడండి, ప్లాస్టిక్ కవర్లు వద్దు - చేతి సంచులు ముద్దు అనే నినాదాలతో రాలి నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేసి, ప్లాస్టిక్ నిషేధించడంపై ఎంపీడీవో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ డబ్ల్యు ఎస్ ఏ.ఈ ఎస్ కె. సూజ్జహన్, డి ఆర్ డి ఏ ఏపీఎం ఎన్.మంగాయమ్మ, హౌసింగ్ ఇంచార్జ్ ఏ.ఈ ఎస్.కె. దాదా, మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కె. రవి ప్రకాష్, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అన్నారు భూగర్భ జలాలు అడుగంటిపోయి భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడుతుందన్నారు. అనంతరం మొక్కలు నాటారు.

# గొల్లప్రోలు ఈబీసీకాలనీ పుంత రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం





**గొల్లప్రోలు జూలై 19 మనం న్యూస్** : గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధి ఈబీసీకాలనీ లో పిఠాపురం శాసనసభ్యుడు పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రభుత్వ0 170 మీటర్ల పుంతరోడ్డు ఇంజనీరింగ్ ఏఈ ప్రభాకర్ రావుపరివేక్షణలో 14 లక్షల ప్రభుత్వం నిధులతో పుంతరోడ్డు నిర్మాణం వేగవంతం చేశారు ఈ సందర్భంగా స్థానిక జనసేన పార్టీ నాయకులు ప్రజలు ఇలా మాట్లాడారు. దశాబ్దాల నుండిఈపుంత రోడ్డు మార్గం అభివృద్ధి గురించి పట్టించుకున్న ప్రజా ప్రతినిధులు కనిపించల లేదన్నారు. పిఠాపురం శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్ సంవత్సరం కాలంలో పిఠాపు రం.యుకొత్తపల్లి గొల్లప్రోలు మండలా లలోఅభివృద్ధి సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారని స్థానిక ఈ బీసీ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ పిఠాపురంలో సొంతనివాసం ఏర్పరచు కోవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# శ్రీ విజేత లో ఆషాఢం గోరింటాకు

**దతాళ్లపూడి, 19 జూలై మనం న్యూస్** : ఆషాఢ మాసంలో ఆడపిల్లలు తమ చేతులకు, కాళ్ళకు గోరింటాకు పెట్టుకొని మురిసిపోతుంటారు. ఆచారం మాటున దాగిఉన్న ప్రయోజనాలు అనేకం అంటూ శ్రీ విజేత హై స్కూల్ లో శనివారం ఆషాఢం గోరింటాకు అనే కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులు అందరూ తమ చేతులకు గోరింటాకు పెట్టుకొని కనువిందు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఆషాఢం మాసం సాధారణంగా వర్షాకాలంలో వస్తుందని, వర్షాల కారణంగా వాతావరణం చల్లబడుతుంది, కానీ మన వంట్లో వేడి వాతావరణానికి తగ్గట్లుగా మారదు కాబట్టి గోరింటాకు పెట్టుకోవడం ద్వారా మన వంట్లో వేడి తగ్గడం, అదే విధంగా గోరింటాకు రోగనిరోధక లక్షణం కలిగి మనకు ఆరోగ్యాన్ని అందిస్తుందని తెలిపారు. సాధారణంగా ఆడవాళ్లు బట్టలు ఉతికే సమయంలో సర్ఫ్ పౌడర్లు, డిటర్జెంట్ లు వాడడం వలన చేతి గోళ్ళు పాడవడం జరుగుతుంది, గోరింటాకు వేసుకోవడం వలన చేతి గోళ్ళు పాడవడం తగ్గుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరుణ, కరిష్మా, గంగారత్నం, సలోమి, సాయి లత, మేరీ కిరణ్మయి, నిస్సి, వెంకట్, ఆలీ, విజయ్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# చెరుకువాడలో గంజాయి విక్రయాలపై ఉక్కు పాదం మోపండి

## మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ



**పెనుగొండ జులై 19 మనం న్యూస్ :** పెనుగొండ శివారు చెరుకువాడలో గంజాయి విక్రయాలు పేట్రేగిపోతున్నాయని వాటిపై ఉక్కు పాదం మోపాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పెనుగొండ ఎస్ఐ కొప్పిశెట్టి గంగాధర కు ఆదేశించారు. శనివారం పెనుగొండలోని సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గడపగడపకు కరపత్రాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంజాయి విక్రయించేవారు ఏ పార్టీ ఎవరైనా సరే ఉపేక్షించేది లేదని కఠినంగా శిక్షించి యువత భవిష్యత్తు అంధకారం కాకుండా కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గంజాయి బానిసైన యువకులు నేర ప్రవృత్తికి పాల్పడుతున్నారని స్థానికులు తెలిపారని చెప్పారు. సమాచారాన్ని సేకరించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఇటీవల పెనుగొండ గ్రామ శివారు చెరుకువాడలో ఆరు దొంగతనాలు జరిగాయని పోలీసులు వాటిపై చర్య తీసుకోవడంలో నిర్లక్ష్యంగా ఉన్నారని స్థానికులు ఆరోపించారు.పోలీసులు గస్తే నిర్వహించాలని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పోలీసులకు ఆదేశించారు.పితాని సత్యనారాయణ వెంట గ్రామ సర్పంచ్ నక్క శ్యామల సోనీ,సొసైటీ అధ్యక్షులు(ఛైర్మన్) నక్క వేద వ్యాస శాస్త్రి,చింతపల్లి గనిరాజు, మండల అధ్యక్షులు గుత్తుల లోకేశ్వరరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# గత పాలకులు ఐదేళ్లలో చేయని అభివృద్ధి కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసింది

## మాజీ మంత్రి,ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ.



**పెనుగొండ జులై 19 మనం న్యూస్ :** వైసీపీ పాలనలో పింఛన్లు పెంపు వెయ్యి రూపాయలు పెంచేందుకు ఐదేళ్ల పాలన పట్టిందని ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఒక్క సంతకంతో పింఛన్లు పెంపు చేసిన ఘనత చంద్రబాబుదేనని మాజీమంత్రి ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పెనుగొండ మండలం వడలి సిద్ధాంతం పెనుగొండ గ్రామల్లో లో సుపరిపాలనకు తొలి అడుగుకార్యక్రమాలు నిర్వహించారు. ఏడాది పూర్తయిన సందర్భంగా గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. సూపర్ సిక్స్ పథకాలను 95% పూర్తిచేసి ఇచ్చిన హామీ ను నిలబెట్టుకున్న చంద్రబాబు నాయుడు అట్టడుగు వర్గాలను సంపన్నులుగా చేయాలని ఉద్దేశంతో పి ఫోర్ లక్ష్యమని అన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లిక్కర్ స్కాం లో సిట్ విచారణ ఎదుర్కొంటున్నారని అన్నారు. కక్షలు కక్షపూరిత పాలన సాగించిన వైసీపీ పాలకులు నీతులు వల్లిస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని విమర్శించారు. త్వరలోనే అన్నదాతలకు అన్నదాత సుఖీభవ బ్యాంకు ఖాతాలో జమ చేస్తారని అన్నారు. గత పాలకులు ప్రజా సమస్యలు చెబితే వారిపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టేవారని కానీ కూటమి ప్రభుత్వంలో ఆ ఇబ్బందులన్నీ తొలగిపోయాయని అన్నారు. జగన్ ప్రభుత్వం గుంతలు కూడా పూడ్చలేకపోయిందని ముఖ్యమంత్రి చంద్రబాబు గుంతల పూడ్చడంతో పాటు కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టారని కితాబిచ్చారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అంటూ చెబుతున్నారని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు నక్క శ్యామల సోనీ శాస్త్రి , చింతపల్లి గన్ని రాజు, మండల అధ్యక్షులు గుత్తుల లోకేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు, క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికలలో బీసీల వాటా ఖచ్చితంగా తేల్చాలి..

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోను దుర్గా నరేష్

## ఈ నెల 23,24 తేదీలలో చలో ఢిల్లీకి పిలుపు





**గాంధీనగర్ జులై 19 మనం న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే కులగణన ,జనగణన చేపట్టాలని ,జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిస్తున్నామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోను దుర్గా నరేష్ అన్నారు. ఈనెల 23వ తేదీన ఢిల్లీలో బీసీ ముఖ్య నేతలు అందరితో సమావేశం ఏర్పాటు చేశామని, 24వ తేదీన ఢిల్లీలోనే తమ నిరసన వ్యక్తం చేస్తామని స్పష్టం చేశారు.. ఈ కార్యక్రమాలలో బీసీ ఎంపీలతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన బీసీ నేతలు పాల్గొంటారని చెప్పారు.. రాబోయే ఎన్నికలలో కచ్చితంగా బీసీల వాటా తేల్చాలనే ముఖ్య లక్ష్యంతో కదం తొక్కుతున్నామని ఆయన పేర్కొన్నారు.. విజయవాడ గాంధీ నగర్ లోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బోను దుర్గా నరేష్ మాట్లాడరు...ఈనెల 23,24 తేదీలలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు ఢిల్లీలో నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.. బీసీ కులగణన, బీసీలకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు, రాబోయే ఎన్నికలలో బీసీల వాటా తేల్చాలనే ప్రధాన లక్ష్యాలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.. అక్కడ జరిగే సమావేశం అనంతరం తీసుకున్న నిర్ణయాలను ప్రధాని మోడీ , కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు.. గతంలో తాము చేసిన ఉద్యమాల వలనే బీసీ బిల్లు చట్ట రూపం దాల్చే విధముగా ముందుకు వెళ్తుందన్నారు.. అదేవిధంగా బీసీలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.. బీసీలను ఎదగనివ్వకుండా టార్గెట్ చేసి దాడులు చేయటం ఏమిటని ప్రశ్నించారు.. అధికారంలోకి వస్తే బీసీలకు అండగా ఉంటామని హామీ ఇచ్చి అధికారం చేపట్టగానే వారిని నిర్లక్ష్యం చేస్తున్నారు అని చెప్పారు.. బీసీలను అక్రమ కేసుల్లో ఇరికించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు.. సినిమాలలో హీరోగా చేయటం వేరు రాజకీయాలు వేరు అని ఆయన అన్నారు..కేంద్రం ఇచ్చిన స్క్రిప్టులు ఇక్కడ చదవటం ఏమిటని ప్రశ్నించారు..ఒక భాషను బలవంతంగా రుద్దటం కరక్ట్ కాదన్నారు.. బీసీల భవిష్యత్ బాగుండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని బోను నరేష్ విజ్ఞప్తి చేశారు.. కక్షపూరిత రాజకీయాలకు స్వస్తి పలికి ఆహ్లాదకర రాజకీయాలు ప్రారంభించాలని కోరారు.. అగ్రకులాలపై ఏనాడు దాడులు జరగలేదు అని బీసీల పైన మాత్రమే ఎందుకు దాడులు జరుగుతున్నాయని ప్రశ్నించారు... బీసీ లు ఎదగటం ఇష్టం లేని వారే తమను అణగదొక్కుతున్నారని నరేష్ మండిపడ్డారు.. అనంతరం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు భీమవరపు హేమ మాట్లాడుతూ సమాజం ముందుకు వెళ్లేదే బీసీలకు అని గుర్తుంచుకోవాలన్నారు.. ఎన్నికల సమయంలో తమను వాడుకొని అనంతరం వదిలేస్తున్నారని గుర్తు చేశారు.. అగ్రకులాలు మాత్రమే ఉద్యోగాలు పదవుల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు.. 20% ఉన్న అగ్రకులాలు మాత్రం 80 శాతం పదవుల్లో ఉన్నారని,, 80 శాతం ఉన్న ప్రజల్లో 20% పదవుల్లో మాత్రమే ఉన్నారన్నారు. ఈ సమావేశం అనంతరం చలో ఢిల్లీ పోస్టర్ ను విడుదల చేశారు.. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం స్టేట్ యూత్ కన్వీనర్ రంగు విక్రమ్,, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు పోతిన వరప్రకాష్,, పిల్లా దినేష్,, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం..పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

## కందుల దుర్గేష్

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడమే ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకి పెట్టుబడి అని పిలుపు

## ప్లాస్టిక్ నిషేధం అందరి బాధ్యత - వాటి స్థానంలో గుడ్డ సంచులను వినియోగించాలని సూచన

## ఇంట్లోని చెత్తా చెదారాన్ని బయట వేసే క్రమంలో భూమిలో కరగని ప్లాస్టిక్ ను వేరు చేయాలని తెలిపిన మంత్రి దుర్గేష్










నిడదవోలు జూలై 19 మనం న్యూస్ : పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆరోగ్యకర జీవన విధానానికి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని మంత్రి కందుల దుర్గేష్ ప్రజానీకానికి పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రతి నెలా 3వ శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఒక్కో థీమ్ తో ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్న నేపథ్యంలో జులై నెల 3వ శనివారం ప్లాస్టిక్ వాడకం ప్రమాదకరమని తెలుపుతూ ప్లాస్టిక్ భూతాన్ని అంతం చేద్దామన్న నినాదంతో కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం కానూరు గ్రామంలో మంత్రి కందుల దుర్గేష్ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. కానూరు కూడలిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ మానవహారం నిర్వహించారు. చెత్త నిర్వహణను కట్టుదిట్టంగా నిర్వహించి పర్యావరణాన్ని కాపాడతామని, పర్యావరణానికి ముప్పు తెచ్చే ప్లాస్టిక్ ను వినియోగించమని, ప్రతిరోజూ స్వచ్ఛత కోసం కొంత సమయం కేటాయిస్తామని మంత్రి దుర్గేష్ ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రజలు బాధ్యతగా పర్యావరణ రక్షణకు నడుం బిగించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రజలు, అధికారులతో కలిసి పలు స్లోగన్స్ చేశారు. ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం, రిఫ్రిజిరేటర్,ఏసీలు తదితర వస్తువుల వినియోగం వల్ల వెలువడే వాయువులతో ఓజోన్ పొరకు విచ్ఛిన్నం ఏర్పడి పర్యావరణానికి హాని కలుగుతున్న నేపథ్యంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి క్రమక్రమంగా అంతం చేద్దామని అన్నారు. తద్వారా మన గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్ల వినియోగంలో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను ప్రజలు పాటించాలన్నారు. ఈ సందర్భంగా రక్షణ కవచంగా ఉన్న ఓజోన్ పొర ప్రయోజనాలను వివరించారు. గ్రీన్ హౌస్ ఎఫెక్ట్ గురించి అర్థమయ్యేలా వివరించారు.ఇంట్లోని చెత్తా చెదారాన్ని బయట వేసే క్రమంలో భూమిలో కరగని ప్లాస్టిక్ ను వేరు చేద్దామని పిలుపునిచ్చారు. తద్వారా రీసైక్లింగ్ కు అవకాశం ఉంటుందన్నారు.ప్లాస్టిక్ సంచులు, వస్తువులకు బదులు ప్రత్యామ్నాయాలను వినియోగించాలని సూచించారు. ప్రస్తుతం ప్రధాన నగరాల్లో ప్లాస్టిక్ బాటిళ్ల స్థానంలో గాజు సీసాలు వినియోగిస్తున్నారని తెలిపారు. ఎవరికి వాళ్లు తమ తమ ఇళ్ళతో పాటు ప్రభుత్వం నిర్మించిన రోడ్లను, కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోకపోతే అనారోగ్యాలబారిన పడతామని తెలిపారు. చెత్తాచెదారాలు ఎక్కడ పేరుకుపోయినా అంతిమంగా నష్టపోయేది మానవుడే అన్న విషయం ప్రతి ఒక్కరు గ్రహించాలని అందరికీ అర్థమయ్యేలా మంత్రి దుర్గేష్ వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం భవిష్యత్ లో ఉద్యమంగా మారుతుందని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో, డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ మంత్రివర్యులు పవన్ కళ్యాణ్ సారథ్యంలో స్వచ్ఛాంధ్ర, ప్రధాని మోదీ సారథ్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిరంతరంగా అమలు చేస్తూ దేశాన్ని, రాష్ట్రాన్ని అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ప్రతి నెలా 3వ శనివారం ఈ తరహా కార్యక్రమాలు చేస్తూ తప్పనిసరిగా ఇంటినే కాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సందేశాన్ని ఇస్తున్నామన్నారు. అలా ప్రతి నెల 3వ శనివారం ఒక్కో కార్యక్రమంతో ప్రజల్లో చైతన్యం కలిగిస్తున్నామన్నారు. జులై మాసంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం, గుడ్డ సంచులు వినియోగిద్దాం అన్న నినాదంతో ప్రజల్లోకి వచ్చామన్నారు. స్వచ్ఛత మన లక్ష్యం - ప్లాస్టిక్ ను చేద్దాం దూరం మంత్రి దుర్గేష్ నినదించారు. అనంతరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో భాగంగా నిడదవోలు నియోజకవర్గంలోని 211 అంగన్వాడి కేంద్రాలకు గాను సొంత అంగన్వాడీ భవనాలను కలిగిన 131 అంగన్ వాడీ కేంద్రాలను సాక్షం అంగ్ వాడీ కేంద్రాలుగా అప్ గ్రేడ్ కావడంతో ఆయా కేంద్రాలకు టీవీలు, వాటర్ ఫిల్టర్ లు, క్రీడా వస్తువులు మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో కానూరు సర్పంచ్ భావన మధు, డివిజనల్ పంచాయతీ అధికారి వై. అమ్మాజీ, ఎంపీడీవో కె. ఉమా రాజ్యలక్ష్మి పద్మజ, మండల తహసిల్దార్ కే నిరంజన్, సిడిపిఒ ఎం ఆసా రోహిణి, నాయకులు పిప్పర రవి, వాకలపూడి వీర్రాజు, ముల్లపూడి రాజేంద్రప్రసాద్, కోలా సీతయ్య, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పరిసర ప్రాంతాలను పరి శుభ్రంగా ఉంచుకోవాలి

## ఎంపీడీవో బి కృష్ణమోహన్.

## ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చడానికి చర్యలు చేపడుతున్నాం

## పంచాయతీ సీనియర్ కార్యదర్శి జివిఎల్ నరసింహారావు( నాగబాబు).



ఆచంట జులై 19 మనం న్యూస్ : ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుని తద్వారా ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆచంట మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి(ఎంపీడీవో) బి కృష్ణమోహన్ మహిళలకు తెలియజేశారు.ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛఆంధ్ర, స్వర్ణాంధ్ర,సాస కార్యక్రమంలో భాగంగా శనివారం ఆచంట గ్రామపంచాయతీ పరిధిలోని కాపుల పాలెంలో ఎంపీడీవో బి కృష్ణమోహన్,పంచాయతీ సీనియర్ కార్యదర్శి జివిఎల్ నరసింహారావు(నాగబాబు)ని వెంటబెట్టుకుని ప్రతి ఇంటిని సందర్శించి గృహనీలకు పారిశుద్ధ్యం,తడి చెత్త పొడి చెత్త, ఇంటి పరిసరాలు శుభ్రత వంటి కార్యక్రమం పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో బి కృష్ణమోహన్ మాట్లాడుతూ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు గ్రీన్ వెహికల్స్ ను తీసుకుని మీ ఇంటి దగ్గరికి వచ్చినప్పుడు తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా వేయాలని తద్వారా చెత్త నుండి సంపద సృష్టించడానికి వీలు కలుగుతుందని అన్నారు.తదనంతరం పంచాయతీ కార్యదర్శి జివిఎల్ నరసింహారావు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలు చేపట్టి పంచాయతీ కార్మికుల ద్వారా తడి చెత్త పొడి చెత్తను వేరువేరుగా సేకరించడం జరుగుతుందని తెలియజేశారు, అలాగే ఇంటి పరిసర ప్రాంతాల్లో నీటి కుంటలు నిలువ లేకుండా చూసుకోవాలని తద్వారా ప్రాణాంతక వ్యాధులు అయినటువంటి డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి రోగాల బారిన పడకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.అలాగే గ్రామంలో పూర్తిస్థాయిలో ప్లాస్టిక్ ను నిర్మూలించడానికి పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని తెలియజేశారు.

# విజయవాడలో టెక్నో స్పోర్ట్ స్టోర్ ప్రారంభం






**గాంధీనగర్ జులై 19 మనం న్యూస్ :** దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న యాక్టివ్ వేర్ బ్రాండ్లను కస్టమర్లకు మరింత చేరువ చేసేందుకు టెక్నో స్పోర్ట్ ఆంధ్రప్రదేశ్‌లో తొలి ఎక్స్ క్లూజివ్ బ్రాండ్ ఔట్ లెట్ విజయవాడలో ప్రారంభమైంది. విజయవాడ నగరంలోని మొగల్రాజపురంలో 1,800 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ ఔట్ లెట్ ను శనివారం పలువురు ప్రముఖులు ప్రారంభించారు. ఈ సందర్భంగా టెక్నో స్పోర్ట్ సీనియర్ మేనేజర్ విఎం మెర్చంటేజర్ మోనిక, వీఎం మర్చంటేజర్ డేటా అనలిస్ట్ జ్యోతి మాట్లాడుతూ విజయవాడ క్రీడారంగ స్ఫూర్తికి గుండె వంటిదని, ఇటువంటి నగరంలో క్రీడాకారులు, ఫిట్‌నెస్ యాక్టివిటీస్ చేసే వారికి అవసరమైన బ్రాండెడ్ దుస్తులు, ఉపకరణాలు తమ ఔట్ లెట్ లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అత్యుత్తమ ఇన్ క్లాస్, మేడ్ ఇన్ ఇండియా దుస్తులు అందుబాటులోకి తెచ్చామని, విజయవాడ, పరిసరాల వారిని ఇవి ఎంతగానో ఆకర్షిస్తాయని, ఉపకరిస్తాయని తెలిపారు. టెక్ స్పోర్ట్ ప్రారంభం సందర్భంగా దాదాపు విజయవాడ రన్నర్స్ సొసైటీ, అమరావతి సైకిల్ క్లబ్, క్యాపిటల్ సైకిల్ క్లబ్ నిర్వహించిన 5కే రన్ మారథాన్, సైక్లింగ్ ఈవెంట్ ఉత్సాహభరితంగా సాగాయని వివరించారు. ఈ కార్యక్రమంలో 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. ప్రత్యేక స్పోర్ట్స్ ఈవెంట్లకు నాణ్యమైన టీ షర్టులను లోగోలతో సరఫరా చేస్తామని చెప్పారు. ప్రస్తుతం ఇది దేశంలో 14వ ఔట్ లెట్ అని, ఈ ఏడాది చివరికి 50 ఔట్ లెట్లు ప్రారంభించాలని టెక్ స్పోర్ట్ యాజమాన్యం నిర్ణయించిందని తెలిపారు.

# పీహెచ్‌సి నందు స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర అవగాహన ర్యాలీ




**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 19 మనం న్యూస్ :** తాడువాయి పీహెచ్సీ నందు స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ ర్యాలీ చేశారు ప్లాస్టిక్ వస్తువులు వాడటం వల్ల భూమిపై వ్యర్థాలు ఎక్కువైపోతున్నాయని డాక్టర్ మనోజ్ఞ అన్నారు భూగర్భ జలాలు అడుగంటిపోయి భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడుతుందన్నారు. అనంతరం మొక్కలు నాటారు

# జగ్గంపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గా జీవి లలిత కుమారి




**జగ్గంపేట. జూలై 19. మనం న్యూ స్.:** జగ్గంపేట అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గా జీ.వి. లలిత కుమారి శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈమె రాజమండ్రి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ గా పనిచేసినట్టు ఆమె తెలిపారు ఇప్పటివరకు ప్రిన్సిపల్ ఇంచార్జిగా రాజకుమారి చొల్లంగి బదిలీ అయ్యారు ఈ సందర్భంగా డాక్టర్ లలిత కుమారి మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో నా వంతు పాత్ర పోషిస్తానని వారికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటానన్నారు వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు మంచి పోషకాహారం వారి యొక్క ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకుని విద్యావంతులుగా తీర్చిదిద్దుతానని ఆమె అన్నారు. పాఠశాలలో విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులు బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపాల్ కు పూల గుచ్ఛంతో స్వాగతం పలికారు.

# వెనకబడిన కాపులకు చేయూత

## కె-9 2025 -26 నూతన కార్యవర్గం ఎంపిక





**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 19, మనం న్యూస్ :** 2025 -26 సంవత్సరానికి కే-9 కష్టం వస్తే కాపు కాద్దాం మొట్టమొదటి కార్యవర్గాన్ని సంఘ సలహాదారు రావూరి కృష్ణ ప్రతిపాదించగా సభ్యులంతా ఆమోదం తెలిపారు శనివారం జంగారెడ్డిగూడెం రావూరి జంక్షన్ స్వరాజ్ రెసిడెన్సీ పక్కన వాసిరెడ్డి శ్రీనివాస్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘ అధ్యక్షులుగా తొమ్మిదేళ్ల శ్రీను కార్యదర్శిగా శీలం కృష్ణం రాజు కోశాధికారిగా పులఖండం మోహన్ ఎంపిక అయ్యారు సంఘ అధ్యక్షులు దాకారపు కృష్ణ మాట్లాడుతూ నూతన కార్యవర్గం జులై 2025 నుండి జూన్ 2026 వరకు కొనసాగుతారని కాపు కులంలో ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు చేయూత వ్యాపార రంగంలో సలహాలు సూచనలు అందించడమే లక్ష్యంగ పని చేస్తారని తెలిపారు పోల్నాటి బాబ్జి మాట్లాడుతూ కే-9 నూతన కార్యవర్గం మెట్ట ప్రాంతంలో కాపు కులానికి సంభందించి వారికీ కష్ట సమయంలో అండగా ఉంటారని కాపు కులంలో సామాజిక చైతన్యం తీసుకు వస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు నూతన అధ్యక్షులు తొమ్మిదేళ్ల శ్రీను మాట్లాడుతూ అధ్యక్ష పదవి బాధ్యతగా స్వీకరిస్తాని కాపు కులానికి అన్ని విధాలుగా సేవలు అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో వలవల తాతాజీ గౌతు సత్యేంద్ర రాఘవరాజు ఆదివిష్ణు జి .ఏ ప్రసాద్ మేకల రాంమోహన్ దాసరి బోసురాజు మణికే సత్యనారాయణ సాయి వంకాయల పండు బల్లె పండు దాకరపు నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్న వితరణ



**గాంధీనగర్ జూలై 19 మనం న్యూస్):** శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో శనివారం కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గత ఐదు సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాత జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ సహకారంతో అన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్, దత్తి జ్యోతి, గద్దల ధనలక్ష్మి, పబతి కృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి




**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 19(మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి ర్యాలీ సాగింది ఛైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి కమిషనర్ వెంకట రమణ పాల్గొన్నారు ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని ప్రతి ఒక్కరూ సమాజానికి ఉపయోగపడే గుడ్డ సంచులు ఉపయోగించాలని కోరారు

# గోదావరిలో యువకుడి గల్లంతు

## కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న దర్శనానికి వచ్చిన యువకుడు.

## యువకుని ఆచూకీ కోసం గాలింపు చర్యలు.



**ఆత్రేయపురం జూలై 19 మనం న్యూస్.** అంబేద్కర్ కోనసీమ జిల్లా వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన ఓ యువకుడు గోదావరిలో గల్లంతైన విషాదకర సంఘటన శనివారం ఉదయం చోటు చేసుకుంది. తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా సత్తుపల్లి నివాసి పామర్తి దీనేష్ (23), ఇంజనీరింగ్ విద్యార్థి, అతని స్నేహితులు కలిసి శుక్రవారం రాత్రి సత్తుపల్లి నుంచి ఆరుగురు కారులో వాడపల్లి వెంకన్న దేవాలయనికి బయలుదేరారు. తెల్లవారుజాము నాలుగు గంటల ప్రాంతంలో ఆలయానికి చేరుకున్న వారు, ముందుగా గోదావరిలో స్నానం చేసి అనంతరం స్వామి దర్శనం చేసుకోవాలని నది తీరం చేరారు. అయితే గోదావరి ప్రవాహం తీవ్రత గమనించని యువకులు అక్కడ నాటు పడవ ఉండగా దాని పైకి ఎక్కి గోదావరి నదిలో దూకారు. ఈత రాకపోవడంతో పామర్తి దీనేష్ నీటిలో మునిగి గల్లంతవ్వగా, మిగిలిన మిత్రులు వడ్డుకు చేరుకొని స్థానికుల సాయంతో గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకుండా పోయింది. విషయం తెలుసుకున్న ఆలయ ఈవో డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, రెవెన్యూ, పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. సంఘటన స్థలానికి ఎస్డిఆర్ఎఫ్ బృందాన్ని పిలిపించారు. గజఈతగాళ్లు, పోలీసులతో కలిసి విస్తృతంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు. వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో గాలింపు చర్యలు కొంచెం అవాంతారాలు మధ్య కొనసాగుతున్నాయి.

